# టూరిస్టులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి

- పల్లె, పట్టణ ప్రగతితో రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- కారు గుర్తుపై ఓటు వేసి హ్యాట్రిక్ సాధిద్దాం
- 'వనమా' మనుమరాళ్ల ప్రచారం



హమాలీ కార్మికులను ఓటు అభ్యర్థిస్తున్న వనమా మనుమరాళ్లు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 16 : కొత్తగూడెం నియోజకవర్గానికి చుట్టపుచూపుగా వచ్చి ఐదేళ్లకొకసారి కనిపించే నాయకులు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని వారికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు మనుమరాళ్లు డాక్టర్ వనమా అలేఖ్య, మనిషా, హర్షిణి పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెం పట్టణంలోని హోల్‌సేల్ కూరగాయల మార్కెట్, పాత, పోస్టాఫీస్ సెంటర్, లక్ష్మీదేవిపల్లిలోని సివిల్ సప్లై గోదాంలో ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. పల్లె, పట్టణ ప్రగతితో రాష్ట్రంలోని అన్ని పల్లెలు, పట్టణాల స్థితిగతులను మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి గ్రామం పచ్చదనం, పరిశుభ్రతతో కనిపిస్తున్నాయంటే దానికి కారణం కేసీఆర్ అనుసరిస్తున్న విధానాలే అని స్పష్టం చేశారు. ప్రతి ఊరికి రోడ్లు వేసి రవాణా వ్యవస్థను మెరుగుపరిచారని, చిరువ్యాపారుల కోసం ప్రత్యేకంగా మార్కెట్లు నిర్మించి, వ్యాపారం సజావుగా సాగేలా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటూ ఉంటూ పిలిస్తే పలికే వనమా వెంకటేశ్వరరావును ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా స్థానికంగానే నివాసం ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వనమాను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు బత్తుల మధుచంద్, బీఆర్ఎస్ నాయకుడు నేరేళ్ల శ్రీనివాస్, కోసున వాసు, ఖాజా మోహినుద్దీన్, జవహర్, సంగెం శివ, బర్ల అన్వేష్, కంచర్ల రామారావు, మాట్ల గాయత్రి పాల్గొన్నారు.

# సరిహద్దు చెక్‌పోస్టుల్లో పటిష్ట నిఘా

కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 : జిల్లా సరిహద్దు ప్రాంతాలైన చట్టి, అశ్వారావుపేట చెక్‌పోస్టుల్లో గట్టి నిఘా ఏర్పాటు చేసి డబ్బు, మద్యం, గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ అరుణ్ గోయల్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీవోసీ నుంచి ఎన్నికల అబ్జర్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సంజీబ్‌కుమార్ పాల్ మాట్లాడుతూ తాను ఇల్లెందు నియోజకవర్గంలో అన్ని పోలింగ్‌స్టేషన్లను తనిఖీ చేసినట్లు, అక్కడ విద్యుత్, మంచినీరు, దివ్యాంగులకు సౌకర్యాలను పరిశీలించినట్లు చెప్పారు. ఎన్నికల పరిశీలకులు హరికిశోర్, కమల్ కిశోర్, గణేశ్, పోలీస్ అబ్జర్వర్‌లు స్వప్నశేఖర్, జయంత్‌సింగ్ పాల్గొన్నారు.



## కలెక్టర్‌కు ఓటరు సమాచార స్లిప్పులు అందజేత

పాల్వంచ, నవంబర్ 16 : మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రం నంబర్ 72 ప్రియదర్శిని పాఠశాలలో కలెక్టర్‌కు బీఎల్‌వోలు గురువారం పోలింగ్ సమాచార స్లిప్పులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్లకు పోలింగ్ స్లిప్పులు పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. ఓటరు స్లిప్పు వెనుక బార్‌కోడ్ ఉంటుందని, స్కానింగ్ చేస్తే పోలింగ్‌కేంద్రం సమాచారం తెలుస్తుందన్నారు. మూడురోజుల్లో పోలింగ్ స్లిప్పులు పంపిణీ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.


### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **భద్రాచలం బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రాయ కోటేశ్వరరావు**, తండ్రి : **వెంకటేశ్వరరావు**, **వయస్సు** : 32 సం||లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : బూర్గంపహాడ్ గ్రామం మరియు మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి** : జిల్లా రిజిస్ట్రార్, ఖమ్మం, బూర్గంపహాడ్ సబ్ రిజిష్ట్రార్ వారి ఇలాఖా, బూర్గంపహాడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ రెవిన్యూ బూర్గంపహాడ్ గ్రామంలోని సర్వే నెం. 269/ఈ లోని **డాక్యుమెంట్** నెం. **126/2021** ప్లాట్ నెంబరు. 1, వైశాల్యం : 313.08 చ||గ|| మాత్రం గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : దుగ్గిరాల జయంతి, **పడమర** : 18 అడుగుల రోడ్డు, **ఉత్తరం** : 20 అడుగుల రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెంబరు : 02.

**పలివెల గణేష్ బాబు**
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278


# ప్రచారంలో దూసుకుపోతున్న 'కారు'

- వనమా గెలుపు కౌన్సిలర్ల విస్తృత ప్రచారం
- 'గడపగడపకు వనమా'లో పాల్గొన్న బీఆర్ఎస్, టీబీజీకేఎస్, కులసంఘాల నాయకులు



ప్రచారంలో పాల్గొన్న చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 16 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఏ రాష్ట్రంలో కూడా లేవని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. గురువారం మున్సిపల్ కౌన్సిలర్లందరూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం ప్రతి వార్డు, గల్లీగల్లీలో ప్రచారం నిర్వహించారు. కొత్తగూడెం, రామవరంలోని వివిధ వార్డుల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, టీబీజీకేఎస్ నాయకులు, వివిధ కులసంఘాల నాయకులు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని కారు గుర్తుపై ఓటు వేసి మరోసారి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని వివరిస్తూ ప్రచారం చేశారు. కౌన్సిలర్లు చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. ఎమ్మెల్యే వనమా చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి వనమానే గెలిపించాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా, రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఇంటికి సన్న బియ్యం, పెన్షన్ల పెంపు, మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా రూ.3000, స్థలం లేనివారికి ఉచితంగా స్థలం పంపిణీ చేసి ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థికసాయం, ఆరోగ్యశ్రీ బీమా పరిధిని రూ.15 లక్షలకు పెంచుతున్నట్లు ఓటర్లకు వివరించారు. పలు వార్డుల్లో జరిగిన ఈ ప్రచారంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మితోపాటు వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, కౌన్సిలర్లు బాలిశెట్టి సత్యభామ, సాహేరాబేగం, అఫ్జలున్నీషాబేగం, కూరపాటి విజయలక్ష్మి, మోరె రూప, వనచర్ల విమల, అజ్మీరా సుజాత, గుమ్మడెల్లి కళ్యాణి, మాదా సత్యవతి, మాచర్ల రాజకుమారి, కొడగాని పరమేశ్, వేముల ప్రసాద్, బండి నర్సింహారావు, పల్లపు లక్ష్మణ్, అంబుల వేణుగోపాల్, యరమల శ్రీనివాస రెడ్డి, పాలోజు సత్యనారాయణచారి, బోయిన విజయ్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ యూసుఫ్, సుందర్‌రాజు, పిడుగు శ్రీను, కూరపాటి సుధాకర్, కోసున వాసు, అజ్మీరా పూర్ణ, ఎంఎ రజాక్, గుమ్మడెల్లి దుర్గ, పిల్లి కుమార్, మాదా శ్రీరాములు, మాచర్ల శ్రీనివాస్, జగడం కిరణ్, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలో 95 మంది అభ్యర్థులు

**కలెక్టర్ ప్రియాంక ఆల**



వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ) : నామినేషన్ల పరిశీలన, ఉప సంహరణ తదుపరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 95 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. గురువారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, పోస్టల్ బ్యాలెట్ ఫారం 12, 12డీ, ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ, వెబ్ కాస్టింగ్‌పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, సీజర్సు సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, శాంతిభద్రతలు పర్యవేక్షణ పరిశీలకులు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు ఐదు నియోజకవర్గాల్లో 136మంది అభ్యర్థులు 211 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారని, 13వ తేదీన పరిశీలనలో 16మంది అనర్హులుగాను, 15వ తేదీన 25మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. పినపాకలో 18 మంది, ఇల్లెందులో 20మంది, కొత్తగూడెంలో 30మంది, అశ్వారావుపేటలో 14మంది, భద్రాచలంలో 13 మంది మొత్తం 95 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు చెప్పారు. వీరిలో గుర్తింపు పొందిన రాష్ట్ర, జాతీయ పార్టీల నుంచి 20మంది, రిజిష్టర్డ్ పొలిటికల్ పార్టీలు(గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు కాకుండా) 28మంది, స్వతంత్ర అభ్యర్థులు 47మంది ఉన్నట్లు చెప్పారు. ఈ నెల 10వ తేదీన ప్రకటించిన తుది ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 4,71,745 మంది పురుషులు, 4,94,650 మంది మహిళలు, 44 ఇతరులు మొత్తం 9,66,439 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. వీరిలో 732 మంది సర్వీస్ ఓటర్లు, దివ్యాంగులు 13,678 మంది, 18–19 సంవత్సరాల వయస్సు ఉన్న 27,490 మంది, 80 సంవత్సరాలు పైబడిన వారు 13,106 మంది ఉన్నట్లు చెప్పారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బందికి 4500 పోస్టల్ బ్యాలెట్లు, అలాగే దివ్యాంగులకు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు 725 పోస్టల్ బ్యాలెట్లకు దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. దివ్యాంగులకు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగానికి ఈ నెల 20వ తేదీన ప్రతి రిటర్నింగ్ అధికారి కార్యాలయం ద్వారా షెడ్యూల్ తయారు చేయనున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు, బూత్ స్థాయి అధికారులు, పోలింగ్ ఏజెంట్లతో ఇంటికెళ్లి వీడియోగ్రఫీ ద్వారా ఓటుహక్కు వినియోగానికి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.2,93,73,711 నగదు, రూ.2,48,01,333 విలువైన మద్యం, ఇతర వస్తువులు కలిపి మొత్తం రూ.6,85,11,795 కోట్లు సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డీపీఆర్‌వో శీలం శ్రీనివాస్ పాల్గొన్నారు.


### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **లోద్ యశోద, వయస్సు** : 52సం||లు, భర్త : పురన్ లాల్, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం.1–1–62/1, No.2 బస్తీ, ఇల్లందు గ్రా|| మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 7రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రిజిస్ట్రార్, జిల్లా సబ్ రిజిస్ట్రార్ ఇల్లందు మండలం, ఇల్లందు గ్రామ నెం. 2 బస్తీ పరిధిలో గల ఇ.నెం.1–1–62/1, **డాక్యుమెంట్ నెంబర్ : 67/2021** సర్వే నెం. 609 లో గల ఖాళీ స్థల విస్తీర్ణము : 126.2 చ||గ||,గల స్థిరాస్తి కి హద్దులు : **ఉత్తరం** : ఖాళీ స్థలము, **దక్షిణము** : ఖాళీ స్థలము, **తూర్పు** : సిసి రోడ్డు, **పడమర** : కస్తూరి గారి ఇల్లు.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం., సెల్ : 9848022542



మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616